18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
మంగళవారం | 26 నవంబర్ 2024 | పేజీలు 8

కాణిపాకం వరసిద్ధుని సేవలో..

# చిత్తూరు చూడా చైర్ పర్సన్ హేమలత



ఐరాల, మేజర్ న్యూస్ : కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని చిత్తూరు దేవలెప్ మెంట్ అథారిటీ ఛైర్మెన్ సోమవారం ఉదయం దర్శనం చేసుకున్నారు. ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ చిట్టిబాబులు ఆలయ సాంప్రదాయం ప్రకారం వారికిస్వాగతం పలికారు.అనంతరం వారుస్వామివారి సేవలో పాల్గొని స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తరువాత వారికి ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులు చే అశ్వరచన చేసిన అనంతరం వారికి ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో కాణిపాకం ఆలయ ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ మణినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పుంగనూరు ప్రశాంత నిలయం

- భయానక వాతావరణానికి చెల్లు చీటి
- అదే జనసేన ఆశయం



పుంగనూరు, మేజర్‌న్యూస్ : ప్రశాంత వాతావరణంలో పుంగనూరు ప్రజలు జీవించాలనే ఉద్దేశంతోనే తాను జనసేన పార్టీలోకి వచ్చినట్లు ఎన్విఆర్ ట్రస్ట్ అధినేత, జనసేన నేత వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం పుంగనూరులో జనసేన శంఖారావం ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసే పరిస్థితి లేకుండా భయానక వాతావరణం ఉండేదని అలాంటి వాతావరణం మార్చేందుకే జనసేన కృషి చేస్తుందన్నారు. ఎలాంటి ఒడుదుడుకులను అయినా నిర్భయంగా ఎదుర్కొనే దమ్మున్న నేత ఎన్విఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి జనసేనలో చేరడం ఆనందంగా ఉందన్నారు. అలాగే జనసేన అధినేత, ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం చేసిన పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థులు గెలుపొందడం ఎంతో విశేషం అన్నారు. రాష్ట్రంలో కౌలు రైతులకు కోట్ల రూపాయల సొంతదనాన్ని సహాయం చేసిన గొప్ప మనసున్న నేతగా పవన్ కళ్యాణ్ ప్రజాభిమానం పొందారని గుర్తు చేశారు. జనసేనాని 2019 ఎన్నికల్లో ఒక్క సీటు కూడా సాధించలేక ఓడిపోయినప్పటికీ ఓర్పుతో ఉండి గత ఎన్నికల్లో 21 సీట్లు పోటీ చేసి 21 సీట్లు గెలిచిన ఘనత పవన్ కళ్యాణ్‌కి దక్కుతుందన్నారు. ఎంతో ఓర్పు, ఆశయ సాధన కలిగిన పవన్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పుంగనూరు ప్రజలకు జనసేన నేతలకు పిలుపునిచ్చారు. అనంతరం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా తమ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినప్పటికీ రాజకీయ రంగంలో మంచి వాతావరణం తీసుకురావాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నారు. ప్రధానంగా వ్యవసాయ రంగం, విద్యారంగం, ఆరోగ్యం, మంచి పరిపాలన, జనానికి అందించాలని పవన్ కళ్యాణ్ ఆశయ సాధనమే తమకు రక్షణ కవచమని తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత 13 సంవత్సరాలు పాటు ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రతిపక్షంలో కూడా సుదీర్ఘ రాజకీయ అనుభవంతో విలువలు కలిగిన నేతగా ప్రజాభిమానం పొందారని వివరించారు. మిగతా 2లో

అందుబాటులో లేని పి.కొత్తకోట

# వసతి గృహం వార్డెన్

- అవస్థలు పడుతున్న విద్యార్థులు
- ఇన్చార్జ్ వార్డెన్‌తో విద్యార్థులు ఇక్కట్లు



పూతలపట్టు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ అధికారులు పట్టించుకోకవడం కారణంగా పూతలపట్టు మండలం పరిధిలోని పి.కొత్తకోటలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతిగృహము రెగ్యులర్ వార్డెన్ అందుబాటులో లేని కారణంగా విద్యార్థులు చదువులో కుంటి పడటంతో పాటు విద్యార్థులు అవస్థలు పడుతున్నారని స్థానికులు ఆరోపించారు ప్రభుత్వ బాలుర హాస్టల్‌కు గతంలో రెగ్యులర్‌గా ఉన్న వార్డెన్ పై గతంలో ఉన్న చిత్తూరు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తనిఖీలు నిర్వహించి ఆ వార్డెన్ ను సస్పెండ్ చేయడం తెలిసిందే అప్పటి నుంచి రెగ్యులర్ వార్డనే నియమించకపోవడంతో ఇంచార్జ్ వార్డెన్‌గా నియమించడం జరిగింది. దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. ఈ వసతి గృహంలో 6 తరగతి నుండి 10 వరకు చదువుతున్నారు అందులో పేరుకు మాత్రం సుమారు 40 మంది పైగా విద్యార్థులు రికార్డులలో ఉన్నట్లు కానీ వాస్తవంగా పరిశీలిస్తే 20 మంది మాత్రం ఉన్నారు పదవ తరగతి విద్యార్థులు ఉన్న కనీసం ట్యూషన్ చెప్పడం లేదు దీనితో వాళ్లు చదువుకోలేనే పరిస్థితుల్లో ఉన్నారు రెగ్యులర్ వార్డెన్ లేకపోవడంతో వాచ్మెన్ వాటెన్ అవతారం ఎత్తి పెత్తనం చాలా ఇస్తున్నాడు అంతేకాకుండా విద్యార్థులకు మెనూ ప్రకారం ఉదయం రాత్రి ముక్కుబడికా 20 పెట్టి 40 పైగా విద్యార్థులు మిగతా 2లో

# బెల్టుషాపులపై ఉక్కుపాదం

- ఎక్సైజ్ సిఐ సూర్యనారాయణ




వెంకటగిరి రూరల్, సూర్యన్యూస్ : వెంకటగిరి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అక్రమంగా బెల్టు షాపులు ఏర్పాటుచేసుకొని మద్యం విక్రయాలు సాగిస్తే అట్టివారిపై ఉక్కుపాదం మోపుతామని వెంకటగిరి ఎక్సైజ్ సిఐ సూర్యనారాయణ హెచ్చరించారు. సోమవారం ఆయన సూర్య విలేఖరితో మాట్లాడుతూ వెంకటగిరి ఎక్సైజు శాఖ పరిధిలో అసాంఘీక శక్తుల ఆట కట్టిస్తామన్నారు. గంజాయి, హెరెన్ వంటి మరక ద్రవ్యాల విక్రయాలపై గట్టి నిఘా పెట్టామన్నారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు చేసుకోవద్దని సూచించారు. ఒక్కసారి వీటికి అలవాటు పడితే త మ జీవితాలు చేజేతులా నాశం చేసుకొన్న వారు అవుతారని చెప్పారు. యువత పెడదోవ మిగతా 2లో

స్కూల్ అసిస్టెంట్..

# శ్రీనివాసులుపై సస్పెన్షన్

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : పిల్లలకు మంచి విద్యాబుద్ధులు బోధించాల్సిన వ్యక్తి అదే పిల్లలపై క్రూరత్వం ప్రదర్శిస్తూ, తోటి ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులకు ఇబ్బందులు కలిగిస్తున్న ఫిర్యాదులపై విచారణ కమిటీ నివేదికల ఆధారంగా జిల్లా విద్యా శాఖ అధికారి కెవిఎన్ కుమార్ స్కూల్ అసిస్టెంట్ జె. శ్రీనివాసులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. స్కూల్ అసిస్టెంట్ శ్రీనివాసులు గతంలో పనిచేసిన పాఠశాలల్లో కూడా ఇదే రకమైన ప్రవర్తనను కనబరిచారని, అక్కడి పాఠశాల వారణానికి ఇబ్బందులు కలిగించడమే కాకుండా తోటి ఉపాధ్యాయులపై వాట్సాప్ గ్రూపులలో, తన సొంత యూట్యూబ్ ఛానల్‌లో అభ్యంతర కరమైన పోస్టులు పోస్ట్ చేశారని గుర్తించి విచారణ చేపట్టామన్నారు. జిల్లా విద్యాశాఖ కాపాడి అధికారులు పరిపాలనలో ఇబ్బందులకు గురిచేశారన్నారు. పైన జరిగిన సంఘటనలపై సమగ్ర విచారణ చేపట్టామని, శ్రీనివాసులుపై అభియోగాలు నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేసినట్లు తెలిపారు.



# అండర్ పాస్ నిర్మాణానికి చర్యలు

- ఎమ్మెల్యే లేఖకు స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి



చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్ : వాగు నీటి ప్రవాహం, పదిహేనుకు పైగా గ్రామాల ప్రజల రాకపోకలకు సంబంధించి తీవ్ర అడ్డంకి గా మారిన సమస్యను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కృషితో పరిష్కరించారు. చిత్తూరు రూరల్ మండలం పరిధిలో నిర్మితమవుతున్న చిత్తూరు-తచ్చూరు ఎక్స్ ప్రెస్ హైవేలో భాగంగా దిగువమాసపల్లి వద్ద వాగు నీటి ప్రవాహానికి, ప్రజల రాకపోకలకు అడ్డంగా హైవే అధికారులు గోడ నిర్మించారు. దీంతో స్థానికులు విషయాన్ని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ గారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. వాగుకు అడ్డంగా నిర్మించిన గోడ తొలగించాలని అప్పుడే హైవే అధికారులకు ఆదేశించారు. ఇదే సమస్యపై ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కేంద్ర రవాణా మిగతా 2లో



## ఎమ్మెల్యేను సన్మానించిన కురబసంఘ నాయకులు

**పలమనేరు మేజర్ న్యూస్ :** పలమనేరు ఎమ్మెల్యే ఎన్. అమరనాథ రెడ్డిని పలమనేరు నియోజకవర్గ కురబ సంఘ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కురబ సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ గా పట్టణానికి చెందిన సుబ్రహ్మణ్యం గౌడ్ కు అవకాశం కల్పించినందుకు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ సంఘ నాయకులు ఎమ్మెల్యేను భారీ పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం గౌడు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కురబల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని ఈ సందర్బంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు సోమశేఖర్ గౌడ్, చంద్రప్ప గౌడ్, సురేష్, మోహన్, జన, యుగంధర్, శంకరప్ప,పట్టణ నాయకులు ఆర్వీ బాలాజీ,బ్రహ్మయ్యా , ఖాజా, నాగరాజు, శ్రీధర్, మదన్, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## కలత్తూరు శేఖర్ రెడ్డిపై.. వైసిపి 'సస్పెన్షన్ వేటు...



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట వైయస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కలత్తూరు శేఖర్‌రెడ్డిపై అనుకున్నది అనుకున్నట్టే సస్పెన్స్ వేటు పడింది. గతంలో పార్టీకి వ్యతిరేకంగా కార్యకలాపాలకు పాల్పడిన తీరుపై సూళ్లూరుపేట నియోజక వర్గ మాజి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఇచ్చిన పిర్యాదుపై కలత్తూరు శేఖర్‌రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. వైసిపి పార్టిలో ఉంటూ వెన్ను పోటు రాజకీయం చేస్తూ వైయస్ .ఆర్ .కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించడమే కాకుండా పార్టీని బలహీన పరచారని ఇందులో భాగంగానే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన మరి కొందరిపై న కూడ వైయస్ ఆర్ కాంగ్రెస్ అధిష్టానం సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. అంతే కాకుండా త్వరలో బలమైన నాయుకులపై న పార్టీ వేటు వేయనున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ లాంటి నాయకుల పైన పార్టీ కేంద్ర కార్యాలయం నుండి రావలసిన సస్పెండ్ ఆర్డర్స్ జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకాని గోవర్దన్ రెడ్డి ' ద్వార రావడంతో పేటలో చర్చనీయాంశంగా మారాయి ఇటీవల కాలంలో విషయం గ్రహించిన కుత్తూరు జిల్లా అవ్యక్షులను కలిసి రావడం జరిగింది. అంతే కాకుండా తమ ఉనికిని కాపాడుకోవడం కోసం ఇటీవల తాడేపల్లి లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ' ని కలిసిన సంగతి తెలిసిందే. సస్పెన్స్ వేటు పడుతుంది అని తెలిసే వెలుతురు ఉన్నప్పుడే అన్ని సర్దుకోవాలి అన్న రీతిలో తెలుగు దేశం పార్టీలో కూర్చోవడానికి కాస్తంత సీటు సంపాదించుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. చూడాలి మరి కొద్ది రోజులు '

## మహిళా మెడలో బొట్టు గొలుసు అపహరణ

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మహిళా మెడలో బొట్టు గొలుసు అపహరణ అయిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి పట్టణంలోని కొత్తపేట లో నివాసం ఉన్న భారతి అనే మహిళ తనకు ఆరోగ్యం సరిలేఖ ఇంటి ముందర సోమవారం రోజు ఉదయం కూర్చొని ఉండగా ఒక గుర్తు తెలియని మహిళ అక్కడికి వచ్చి మహిళ మెడలో బొట్టు గొలుసు అపహరణ చేసి పారిపోతుండగా బాధితురాలు భారతి కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్నవారు గమనించి గుర్తుతెలియని మహిళలను వెంబడించి పట్టుకొని గొలుసు లాక్కొని దేహ శుద్ధి చేయడం జరిగింది అనంతరం స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు గుర్తుతెలియని మహిళను పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది ఈ గుర్తు తెలియని మహిళ ఎవరు ఏమనేది దర్యాప్తులో తెలియల్సి ఉంది.



## వైభవంగా 5వ వార్షికోత్సవం వేడుకలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని చిన్నమ్మ రెడ్డి కండ్రిగ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి మరియు లక్ష్మీనరసింహస్వామి ఆలయపు ఐదవ వార్షికోత్సవపు వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయాన్ని సుందరీ క రణంగా తీర్చిదిద్దారు. ఆలయంలోని వినాయక స్వామి, లక్ష్మీనరసింహస్వామి లను ప్రత్యేకంగా అలంకరించారు. వేద పండితులచే పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. దాంట్లవారి దేవర ఎద్దు ఊరేగారు. రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బండి హిమాల్ రెడ్డి ఆధ్వర్యంలో అఖండ భజన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మిట్టపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## అందుబాటులో లేని పి.కొత్తకోట వసతి గృహం వార్డెన్

*(మొదటి పేజీ తరువాయి)*



ఉన్నట్లు రికార్డు సృష్టించి వారి పేరుతో నిత్యవసర సరుకులు బియ్యం హాస్టల్ సిబ్బంది స్వాహా చేస్తున్నట్లు తెలిసింది వార్డెన్ లేని కారణంగా విద్యార్థులు షికారులు తిరుగుతున్నట్లు సమాచారం హాస్టల్లో పనిచేసే విధులు నిర్వహిస్తున్న వాచ్మెన్ స్టోర్ కీస్ తన దగ్గర ఉండడంతో అవినీతి మెండుగా ఉన్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు గతంలో చిత్తూరు జిల్లా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని పి కొత్తకోట హాస్టల్లో తనిఖీ చేయడంతో హాస్టల్ వార్డెన్ అందుబాటులో లేకపోవడం కాకుండా విద్యార్థులు పలు వసతులు కరువైనట్లు తనిఖీలో తెలిసింది దీంతో అధికారి విధులు నుండి తొలగించడం జరిగింది అయినా కూడా ఆ హాస్టల్ విధులు నిర్వహించి వార్డెన్,కుక్,కామాటి లు లో ఎలాంటి మార్పు రాలేదని తేలింది కనీసం విద్యార్థులకు చదువు చెప్పడం బ్లాక్ బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో గోడ పై అక్షరాలు రాస్తున్నారు కావున జిల్లా కలెక్టర్ పి కొత్తకోట హాస్టల్లో తనిఖీలు నిర్వహించి రెగ్యులర్ వార్డెన్ విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపాలని స్థానికులు కోరుతున్నారు.

## పుంగనూరు ప్రశాంత నిలయం

*(మొదటి పేజీ తరువాయి)*



పుంగనూరు పచ్చని పొలాలకు, దేవాలయాలకు, చింతపండుకు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని తెలిపారు. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా పుంగనూరు ఆవులకు మంచి గుర్తింపు ఉందని పాడి రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. రానున్న కాలంలో జనసేన నియోజకవర్గ,మండల, నాయకుల, కార్యకర్తల, వీర మహిళ ల సహకారంతో పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యకర్తలు ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు నిరంతర కృషి కొనసాగిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పగడాల రమణ, జనసేన మండల పార్టీ అధ్యక్షుడువిరుపాక్షి, ఎన్.వి.ఆర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిశివ కుమార్ రెడ్డి, భూషణ, దీపా మోహన్ ,చౌడేపల్లి జావిద్, చరణ్, నాగ తేజ, నరేంద్ర బాలాజీ నాయక్, హరినాయక్, బొట్టు శీను పెద్ద సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## బెల్టుషాపులపై ఉక్కుపాదం

*(మొదటి పేజీ తరువాయి)*

పట్టకుండా పాఠశాలలు, కాలేజీల్లో అవగాక సదస్సు లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇక మద్యం షాపు యజమానులు నిబందనలు అతిక్రమిస్తే వారి లైసెన్సులు రద్దు చేసేందుకు కూడా వె నకాడే ప్రసక్తే లేదన్నారు. గ్రామాల్లో మద్యం బెల్టు షాపులు నడుపుతూ పట్టుడితే వారిని జైలుకు పంపుతామని హెచ్చరించారు. బెల్టుషాపుల్లో దొరికి మద్యం ఎక్కడ నుంచి వచ్చిందో ఆరా తీసి సదరు షాపు లైసెన్సుదారులను బాధ్యులను చేస్తూ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించా రు. అసాంఘీక కార్యాక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు. ఇక నాటు సారా తయారీని పూర్తిగా ని ర్మూలించామని చెప్పారు.

## అండర్ పాస్ నిర్మాణానికి చర్యలు

*(మొదటి పేజీ తరువాయి)*

అండ్ హైవేస్ మంత్రి నితిన్ గడ్కరి కి లేఖ రాశారు. ఎమ్మెల్యే లేఖపై కేంద్ర మంత్రి స్పందించి ప్రతిలేఖ రాశారు. దిగువమాసాపల్లి వద్ద అండర్ పాస్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని లేఖలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే కృషి ఫలితంగా దిగువమాసాపల్లి పరిసర ప్రాంతాల్లోని 15 గ్రామాలపైగా ప్రజల రాకపోకలకు సంబంధించిన సమస్య తీరింది. వాగు నీటి ప్రవాహానికి మార్గం సుగమం అయింది. ఫోటో. దిగువ మాస పల్లి వద్ద గల అండర్ పాస్ నిర్మాణానికి సంబంధించి గ్రామస్తులతో మాట్లాడుతున్న చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.






## అధిష్టానం ఏ బాధ్యతలు అప్పగించినా పార్టీ బలోపేతానికి ఒక సైనికుడిలా పని చేస్తాను - కంచర్ల శ్రీకాంత్

### – ఎమ్మెల్సీ ని సన్మానించిన ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం

**కుప్పం, మేజర్ న్యూస్ :**తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల న్రు ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిడిపికి అంకితభావంతో పనిచేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ని శాసనమండలి విప్ గా నియమించినట్టు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఏ బాధ్యతలు అప్పగించినా పార్టీ బలోపేతానికి ఒక సైనికుడిలా పని చేస్తానని తెలిపారు. కదా కష్టాన్ని గుర్తించిన నారా లోకేష్ తనకు టిడిపి తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం పార్టీ అధినేత తనను గుర్తించి శాసనమండలి విప్ నియమించడం ఎంతో ఆనందంగా ఉందంటూ, తనకు పదవి బాధ్యతలు అప్పగించిన అధిష్టాన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు, రాజ్ కుమార్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ శివపార్వతుల కళ్యాణం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్రీయ సేవా సమితి, శ్రీపద్మావతి ప్రార్ధన మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ వెంకటరత్నం సూచనల మేరకు బొమ్మగుంట మహిళలతో సోమవారం లోక కళ్యాణార్థం కన్నులు పండుగగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి దిశా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీలత ముఖ్యఅతిథిగా హాజరై మహిళలతో కలిసి కార్తీక మాసాన్ని సందర్బంగా శివపార్వతుల కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా చేపట్టారు. హరిహరనామ స్మరణతో వేద పండితుల మంత్రాలతో భక్తి పారవశ్యంతో ఉపవాసంతో పూజా కార్యక్రమాన్ని 400 మంది మహిళలతో నిర్వహించి ఉసిరి దీపాలను వెలిగించి, సామూహిక దీపారాధన చేసి తమ శక్తిని ముక్తిని ఆధ్యాత్మికంగా శివనామస్మరణ చేశారు. డిఎస్పి శ్రీలత మాట్లాడుతూ మహిళలందరూ లోకం కోసం సామూహికంగా కార్తీక మాసంలో శివపార్వతుల కళ్యాణం శుభ పరిణామం అని తెలిపారు. కార్తీకమాసంలో వేదాలు, మహాభారతం, రామాయణం, శాస్త్రాలు, ఉపనిషత్తులను అనుసరించి కళ్యాణంలో ఉండే వివిధ క్రతువులను మహిళలకు వివరించారు. సాంప్రదాయాలను గౌరవిస్తూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలుపై అవగాహన కల్పించడం అద్భుతమని కొనియాడారు. మహిళలకు ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు పోలీస్ డిపార్ట్మెంట్ ను సంప్రదిస్తే రక్షణ కల్పించి వారికి అండగా నిలుస్తూ కౌన్సిలింగ్ ఇస్తామని తెలిపారు. లింగ వివక్షత లేకుండా పిల్లలను బాగా చదివించాలని భవిష్యత్తులో వారు కుటుంబానికి ఇటు సమాజానికి ఉపయోగపడే విధంగా తల్లిదండ్రులు వారిని తీర్చిదిద్దాలని రాస్ పొదుపు సంఘాల ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. నాగరాజు అన్నారు. అనంతరం చేతి కర్రలు, దుప్పట్లు, బియ్యం, వినికిడి పరికరాలు పంపిణీ చేశారు. పూజలో పాల్గొన్న మహిళలకు పూజానంతరం కంకణాలు, ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వర ఆలయ ప్రధాన అర్చకుల బృందం, శ్రీ ప్రకాష్ స్వామి వారి బృందం,నాగేశ్వర్, వాణి, నాగరాజు, జోష్ణ తో పాటు రుక్మిణి, తులసి, వరలక్ష్మి, అనసూయ, రాజేశ్వరి, మహిళలు పాల్గొన్నారు.



## వైభవంగా కార్తీకదీపోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శివయ్య అత్యంత పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం సాగర్‌లోని శ్రీసంకల్ప సిద్ధి వినాయక స్వామి ఆలయంలో వైభవంగా కార్తీకదీపోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ కార్తీకమాసంలో దీపారాధన చేయడానికి సర్వపాపాలు తొలగి శుభాలు కలుగుతాయని తెలి పారు. ముందుగా వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సుగంధ ద్రవ్యాలతో నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ఆలయం వద్ద మహిళలు పెద్దలు పిల్లలు అందరు కలిసి కార్తీకదీపాలు వెలిగించి హర హర మహాదేవ శంభో శంకర అంటూ ప్రాణమిల్లారు. ఈ కార్యక్రమంలో పురోహితుడు సురేష్ స్వామి, ఆలయ ధర్మకర్త కొండే చెంగారెడ్డి, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శాంతి, ప్రియ, రాణి, లక్ష్మి, సుభద్ర, వాసు, శ్రీనివాసుల రెడ్డి, రమణమ్మ పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్ధుని సేవలో టీటీడీ మాజీ చైర్మన్ కనుమూరి



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని తిరుపతి తిరుమల దేవస్థానం మాజీ చైర్మెన్,మాజీ పార్ల మెంట్ సభ్యులు కనుమూరి బాపిరాజు కుటుంబ సమేతంగా సోమ వారం ఉదయం దర్శనం చేసుకున్నారు. ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ చిట్టిబాబులు ఆలయ సాంప్రదాయం ప్రకారం వారికి స్వాగతం పలికారు.అనంతరం వారుస్వామివారి సేవలో పాల్గొని స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తరువాత వారికి ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులు చే అశ్వరచన చేసిన అనంతరం వారికి ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రాలు అందజేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 33 మంది

**తిరుపతి బ్యూరో,మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 33 మంది ముద్దాయిలను 4 వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా గౌరవ జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం 33మందికి రూ. 3,30,000 జరిమానా విధించారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ ఎల్ . సుబ్బరాయుడు, అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ బాధ్యత తో విధులు నిర్వర్తించాలని సూచించారు.

## రామ్మూర్తినాయుడుకి నివాళులర్పించిన విజయబాబు



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామ్మూర్తినాయుడు మృతికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతు గుంట విజయ్ బాబు నివాళులర్పించారు. సోమవారం నారా వారి పల్లెలోని రామ్మూర్తినాయుడు ఇంటికి వెళ్ళి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన సతీమణి, కుమారులు నారా గిరీష్, నారా రోహిత్‌లను పరామర్శించారు. ఈ సందర్భంగా విజయ్ బాబు మాట్లాడుతూ తన రాజకీయ ఎదుగుదలకు ఎంతో తోడ్పడిన రామ్మూర్తినాయుడును ఎప్పటికీ మరిచిపోలేనని తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా కార్యకర్తల సంక్షేమానికి కృషి చేశారని కొనియాడారు. విజయబాబు తో పాటు కార్యక్రమంలో పిచ్చాటూరుకు చెందిన సతీష్ నాయుడు, పుత్తూరుకు చెందిన నాయకులు రవినాయుడు, ధనపాల్, విజయ్ చౌదరి, పాండురంగయ్య, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృత దేహం



**వరదయ్య పాలెం, మేజర్ న్యూస్ :** వరదయ్య పాలెం మండలం బత్తలవల్ల చెక్ పోస్ట్ తడ శ్రీకాళహస్తి ప్రధాన రహదారి పక్కనే పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం వరదయ్య పాలెం పోలీసులకు స్థానికులు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆర్టీసీ బస్సులో ఆత్మహత్య చేసుకున్న యువకుడు అనంతపురం జిల్లా వాసి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఏర్పేడు శ్రీకాళహస్తి మార్గంలో మేర్లపాక స్టేజి వద్ద బస్సు ఎక్కి బస్సులోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న గుర్తు తెలియని యువకుడిని అనంతపురం జిల్లా వాసిగా పోలీసులు గుర్తించారు. రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని తిరుపతికి తరలించి అన్ని ప్రసార మాధ్యమాలలో వార్త రావడంతో బుక్కరాయసముద్రంనకు చెందిన ఓ చర్చి పాస్టర్ మృతుడు శ్రీనివాసులుగా గుర్తించారు. చర్చి పాస్టర్ రేణిగుంట పోలీసులను సంప్రదించి మృతుడు శ్రీనివాసులుగా కన్ఫర్మ్ చేసుకుని మృతుడు శ్రీనివాసులు తల్లిదండ్రులు రామకృష్ణ -తిప్పమ్మ లకు సమాచారం అందించాడు.శ్రీనివాసులు (26), పోదురాళ్ల గ్రామం, బుక్కరాయసముద్రం మండలం, అనంతపురం జిల్లా . వాసిగా డిగ్రీ డిస్ కంటిన్యూ చదివిన శ్రీనివాసులు మద్యం అలవాటు ఉండటంతో పాటు ఇంటి నుంచి వచ్చేసి 15 రోజులు గడిచినట్లుగా సమాచారం. ఈ తరహాలోనే మెర్లపాక దగ్గర ఉన్న ఫ్యాక్టరీలో ఉపాధి కోసం ప్రయత్నించి ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ హరిహరన్ తెలిపారు. శ్రీనివాసులు తల్లిదండ్రులు రామకృష్ణ చెప్పమ్మా లు ఇంటి వద్ద నుంచి బయలుదేరినట్లు హెడ్ కానిస్టేబుల్ హరిహరన్ తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 222 అర్జీలు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్)కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో సకాలంలో అర్థవంతంగా పరిష్కారం చూపాలని రీ ఓపెన్ కు తావు లేకుండా అర్జీదారుని సంతృప్తి మేరకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్ . వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వచ్చిన 222 అర్జీదారులకు తాగునీటి సౌకర్యం కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలి అని, పెండింగ్ అర్జీలను త్వరిత గతిన అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, డి ఆర్ ఓ నరసింహులు, తదితర అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. మొత్తం 222 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## హోరాహోరీగా జరుగుతున్న.. రాష్ట్రస్థాయి బేస్‌బాల్ క్రీడలు..

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** సోమవారం తిరుపతి అర్బన్ మంగళం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (మంగళం ట్రెండ్స్) నందు అర్‌ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి "బేస్ బాల్" పోటీలు రెండవ రోజు సోమవారం కూడా హోరాహోరీగా జరుగుతున్నాయని ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ ఎస్.బాబు తెలిపారుఈ పోటీలలో బాలుర విభాగం లో 13 జిల్లాల జట్ల నుంచి 8 జిల్లా క్వార్టర్ ఫైనల్ కు అర్హత



సాధించగా ఇందులో మొదటి క్వార్టర్ ఫైనల్ నందు విశాఖపట్నం, కృష్ణాజిల్లాలు పోటీ పడగా విశాఖపట్నం 3-2 తేడాతో గెలుపొందింది. రెండవ క్వార్టర్ ఫైనల్ నందు శ్రీకాకుళం, వైయస్సార్ కడప జిల్లా తలపడగా అందులో కడప జిల్లా విజయం సాధించింది. విశాఖపట్నం, కడప జట్లు సెమీఫైనల్ అర్హత సాధించాయి. బాలికల విభాగంలో 8 జిల్లా జట్లు క్వార్టర్ ఫైనల్ ప్రవేశించాయి మొదటి క్వార్టర్ ఫైనల్ నందు విజయనగరం,అనంతపురం జట్లు పోటీ పడగా 2-0తో విజయనగరం విజయం సాధించింది. రెండవ క్వాటర్ ఫైనల్ నందు చిత్తూరు, కర్నూలు పోటీ పడగా అందులో 6-5 తేడాతో చిత్తూరు జిల్లా జట్టు విజయకేతనం ఎగిరేసి సెమీ ఫైనల్లోకి ప్రవేశించింది. క్రీడాకారులకు,కోచ్ లకు, టీం మేనేజర్లకు రుచికరమైన భోజనం, వసతి సౌకర్యాలు స్థానిక పాఠశాల నందు కల్పించినట్లు ప్రధాన ఉపాధ్యాయుడు సికేశవులు నాయుడు తెలిపారు.

## 5 ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఒకరి అరెస్ట్



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా, రాజంపేట సెక్షన్ లోని పించా డ్యామ్ వద్ద 5 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు.. ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో డీఎస్పీ జి.బాలిరెడ్డి మార్గనిర్దేశంలో రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందకు చెందిన అర్‌ఎస్ఐ టి. రాఘవేంద్ర టీమ్ రాజంపేట సెక్షన్ లోని పించా డ్యాం వైపు కూంబింగ్ చేస్తుండగా ఆరోగ్యపురం సమీపంలోని చేయ్యేరు వద్ద కొందరు వ్యక్తులను గమనించి వారిని చుట్టు ముట్టేందుకు ప్రయత్నించారు. పోలీసులను గమనించిన వారు పారిపోతుండగా ఒకరిని పట్టుకోగలిగారు. అతనిని అన్నమయ్య జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అక్కడి సమీపంలో దాచి ఉంచిన ఐదు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.అతనిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించగా ఎస్ఐ సీహెచ్.రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే నెలవల



**సూళ్లూరుపేట రూరల్ మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సి పాలిటి కమీషనర్ చిన్నయ్య ' ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా: నిలవల విజయ శ్రీ ముఖ్య అథిలుగా పాల్గొన్నారు. అనంతరం పట్టణ ప్రజలు పలు సమస్యలు పరిస్కారం కోసం ఇచ్చిన అర్జీలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను తెలుసు కొని ఆ సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతో గ్రీ వెన్స్ డేను ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యొక్క అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్ వాకి చర్ల రమేష్ పచ్చ మాధవ నాయుడు, ఎ.కిషోర్, ఆంజనేయులు, ఇవి సురేష్, ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

## భర్త అనారోగ్య సమస్యలతో భార్యాభర్త ఆత్మహత్య..!



**పుంగనూరు మేజర్‌న్యూస్:** భర్త అనారోగ్య సమస్యలతో భార్యాభర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని మేళం దొడ్డి గ్రామానికి చెందిన శ్రీనివాసులు 50 తన భార్య నీలమ్మ 45 ఇరువురు కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నందు ట్రైలర్ పని చేస్తూ జీవనం సాగించేవారు భర్త శ్రీనివాసులకు అనారోగ్యం కావడంతో తన సొంత గ్రామం మేళం దొడ్డికి వచ్చి అక్కడినుండి మదనపల్లి తిరుపతి ప్రాంతాల్లో వైద్య చికిత్సలు చేసుకోవడంతో శ్రీనివాసులకు రెండు కిడ్నీలు పాడైపోయినాయని వైద్యులు చెప్పిన రిపోర్టులో వెల్లడు కావడంతో తమ వద్ద ఉన్న డబ్బులు ఖర్చుపెట్టిన ఆరోగ్యం బాగా కాదని ఉన్న డబ్బులతో బిడ్డ జీవితం బాగుండాలని ఆలోచించి తీవ్ర మనస్తాపం చెంది తమ ఊరి దగ్గర ఉన్న చెట్టుకు ఇద్దరు దంపతులు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని కుటుంబీకులు పేర్కొన్నారు స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి ఇద్దరు దంపతులు మృతి చెందినట్లు గుర్తించి పంచినామా నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది దీనిపై కేసు నమోదు చేయడం జరిగింది దంపతులకు ఒక కుమార్తె కుమారుడు ఉన్నారు.

# వైట్ రిబ్బన్ డే పై అవగాహన కార్యక్రమం

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం హ్యుమానిటీస్ బ్లాక్ సెమినార్ హాల్ నందు ఇంటర్నేషనల్ వైట్ రిబ్బన్ డే నవంబర్ 25 వ తేదీన పురస్కరించుకొని మహిళా అధ్యయన కేంద్ర అసోసియేట్ ప్రొఫెసర్. డాక్టర్ డి ఉమాదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి ఉమాదేవి మాట్లాడుతూ వైట్ రిబ్బన్ డే యొక్క చరిత్రను, ప్రాముఖ్యతను వివరించారు. 2024 వైట్ రిబ్బన్ డే అంశాన్ని వివరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ ప్రొఫెసర్ టి సీతా కుమారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశం చరిత్రలో స్త్రీల యొక్క స్వేచ్ఛ, సమానత్వం ఏ విధంగా ఉన్నది క్రమేణ, ఏ విధంగా హింసాత్మకంగా మారినదో వివరించారు అంతేకాకుండా భారత రాజ్యాంగంలో మహిళలకు గల ప్రత్యేక చట్టాలను సదుపాయాలను గురించి వివరించారు ప్రత్యేకమైన చట్టాలు మహిళలు గర్భస్థం నుండి బాల్యంలో యవ్వనంలో వృద్ధాప్యం వరకు అది ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో







కొన్ని కేసెస్‌లను సోదాహరణంగా వివరించారు ముఖ్యంగా యువతులు సెల్ ఫోను దుర్వినియోగం చేసుకోకుండా, దానిని సద్వినియోగం చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. సమాజంలో మంచి పేరెంటింగ్, స్కూలింగు బాగుండాలని వివరించారు భావి తరంలో మీరు కాబోయే తల్లులు కాబట్టి మీ ద్వారా మార్పు రావాలని అది మీ బాధ్యతగా ఉండాలని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సోషల్ సైన్సెస్ హ్యుమానిటీస్ అండ్ మేనేజ్మెంట్ డీన్ ప్రో. వాణి మాట్లాడుతూ విద్యార్థులు వైలెన్స్ యొక్క నిర్వచనాన్ని మరొకసారి నొక్కి వక్కాణించారు. వైలెన్స్ స్వీయ లేదా ఇతరుల స్వేచ్ఛకు భంగం కలిగించేది ఏదైనా కూడా హింసకిందకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మనం తెలుసుకున్నది అన్నిటిని కూడా ఆచరించవలసిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యంగా సెల్ఫోన్ ఉపయోగించడంలో చాలా జాగ్రత్త వహించాలని విద్యార్థులకు సూచించారు. ముగింపులో డాక్టర్ ఉమాదేవి అసోసియేట్ ప్రొఫెసర్ విద్యార్థులకు పాజిటివ్ యాటిట్యూడ్ గురించి ఆత్మస్థైర్యాన్ని గురించి విశ్లేషణ విశ్లేషణాత్మకంగా వివరించారు ఆర్థికస్వాలంబన ధైర్యంగా ముందుకు కొనసాగుతూ పిల్లలను దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ క్యాంపస్ లో సెల్ఫీ పాయింటు అరేంజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 26 వినతులు

**– అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి 26 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 26 మంది వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతులు అందించారు. అందులో ముఖ్యంగా టి. డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, వీధుల్లో చెత్త తొలగించాలని, టిడ్కో ఇండ్లు ఇప్పించాలని, డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేయాలని కోరారని తెలిపారు. కాగా పి.జి.ఆర్.ఎస్.లో పాల్గొన్న డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ మాట్లాడుతూ తమ వార్డు తో పాటు, నగరంలోని పలు వార్డుల్లో సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చినా ఇంకా పరిష్కరించలేదని అన్నారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ ఆర్.సి.మునికృష్ణ అధికారులను కోరారు. పరిష్కరించాలని అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డిఈలు, ఏసిపిలు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని సనిధిలో టీటీడీ మాజీ చైర్మన్ చదలవాడ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కార్తీకమాసం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు చదలవాడ కృష్ణమూర్తి కుటుంబ సభ్యులతో కలిసి స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు. వీరికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం దక్షిణామూర్తి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముని కుమార్, ప్రసాద్, ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ఎఫెక్ట్ వార్తకు స్పందన...

# గ్రామాల్లో ప్రతిరోజూ చెత్తతీయాలని ఉత్తర్వులు

**– చెత్తసంపద కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీఓ, ఓఈఓఆర్డీ**

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని 19 పంచాయతీలలో ఆ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలు వినియోగంలోకి తీసుకురాకపోవటంతో ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్తను, వ్యర్థపదార్థాలను పడవేస్తుండటంతో గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొందని. ప్రభుత్వ నిధులతో నిర్మించిన చెత్త సంపద కేంద్రాలు వృథాగా పడిఉండటంతో అధికారుల తీరును ప్రజలు బాహాటంగానే




విమర్శిస్తున్నారని అధికారులు మాత్రం వీటిని వినియోగంలోకి తీసుకురావాలంటే ఖర్చుతో కూడుకున్న పని అని చేతులెత్తేస్తున్నారని. చెత్త తీసుకెళ్లే రిక్షాలు వాడకపోవటంతో తుప్పుబట్టి పోతున్నా పట్టించుకోవటం లేదని. ప్రభుత్వం స్పందించి అలంకారప్రాయంగా ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకరావాలని, తుప్పు పడుతున్న చెత్తతోలు రిక్షాలు వినియోగంలోకి తీసుకొచ్చి గ్రామాల్లో అపరిశుభ్రతలేకుండా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారని సోమవారం నేటిదినపత్రిక సూర్యలో వచ్చిన వార్తాకథనానికి స్పందించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి లీలా మాధవి, ఈఓఆర్డీ కృష్ణవేణి వెంటనే స్పందించి ఎక్కడైతే చెత్తతో సంపద కేంద్రాలు వినియోగంలో లేకుండా ఉన్నాయో వాటిని సందర్శించి, వాటి చుట్టుపక్కల గల పిచ్చిమొక్కలను తొలగించి,పారిశుద్యం నిర్వహించి ఇక నుండి ప్రతి గ్రామం లోనూ ప్రతి రోజు చెత్తను సేకరించాలని, విధిగా వర్మికాంపోస్టును తయారుచేయాలని,అన్నింటిని వినియోగంలోకి తీసుకొని రావాలని తెలియజేశారు.గ్రామాలలో గ్రీన్ అంబాజిడర్లు చెత్తసేకరణ చేయకపోతే వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి లేదా అధికారుల దృష్టికి తేవాలని వారు తెలియజేశారు.

# వేగంగా పీజీఆర్ఎస్ సమస్యల పరిష్కారం



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందే వినతులను వేగంగా పరిష్కరించాలని కమిషనర్ పి. నంసింహ ప్రసాద్ చెప్పారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినతలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి లో పరిశీలించాలన్నారు. పరిష్కరించిన సమస్య లను ఎండాస్మెంట్లు జత చేసి సమర్పించా లన్నారు. గత వారం అందిన సమస్యల పరిష్కారంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. సోమవారం పీజీ ఆర్ఎస్ నాటి కార్యక్రమంలో రెవెన్యూ -1, ఫించన్ విభాగం -1 చొప్పున మొత్తం రెండు వినతులు అందాయి.ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్దేశ్వరనందభారతి మహాస్వామికి మహా పుష్పయగం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాయల చెరువు కట్ట సమీపంలో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో ఆదివారం కాలభైరవ స్వామి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా, శ్రీ కాలభైరవ స్వామికి కుర్తాళం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతృశ్రీ రమ్యానందభారతీ స్వామి ఆధ్వర్యంలో సోమవారం 108 సుగంధ ద్రవ్యాలతో మహా పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం నడిచే కాలభైరవ స్వరూపులు కుర్తాళం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారికి 500 కిలోల వివిధ రకాల పుష్పాలతో అభిషేకం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు 1000 మంది పాల్గొన్నారు.



# ఎంపీ దగ్గుమళ్ల చొరవతో దిగువమాసపల్లి అండర్ బ్రిడ్జి నిర్మాణానికి మార్గం సుగమం

**- హర్షం వ్యక్తం చేస్తున్న దిగువమాస పల్లె ప్రజలు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చొరవతో..చిత్తూరు నియోజకవర్గం, చిత్తూరు మండలం, దిగువ మాసపల్లి అండర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి, మార్గం సుగమం అయ్యింది.గత రెండేళ్లుగా సక్రమమైన రహదారి లేకపోవడం వల్ల దిగువ మాసపల్లె ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈనేపథ్యంలో అండర్ బ్రిడ్జ్ ను నిర్మించి, తమ ప్రాంత సమస్యను పరిష్కరించాలని కోరుతూ..టీవల ఆ ప్రాంత ప్రజలు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావును కలసి వినతి పత్రం సమర్పించారు. దీనికి సానుకూలంగా స్పందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు.., దిగువమాస పల్లె అండర్ బ్రిడ్జ్ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ.. కేంద్ర ప్రభుత్వానికి లేఖ



రాశారు. ఇందుకు తక్షణం స్పందించిన జాతీయ రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ.., అండర్ ప్యాసేజ్ ఫెసిలిటీ మంజూరుకు ఆమోదం తెలుపుతూ.. తిరిగి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు సమాదానమిస్తూ.. లేఖ రాసారు.దీంతో దిగువమాసపల్లె అండర్ బ్రిడ్జి నిర్మాణానికి మార్గం సుగమం అయ్యింది.

హర్షం వ్యక్తం చేసిన దిగువ మాస పల్లె ప్రజలు...

చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకు కృతజ్ఞతలు తెలిపిన కూటమి పార్టీ నాయకులు దిగువ మాసపల్లికి సంబంధించి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చొరవతో అండర్ ప్యాసేజ్ ఫెసిలిటీ సమస్యకు పరిష్కారం లభించడంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కూటమి నాయకులు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల కోసం పాటుపడే ప్రసాద రావు లాంటి పార్లమెంటు సభ్యులు దొరకడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు వారు తెలియజేశారు.

## తిరుమలలో అడిషనల్ ఈఓ తనిఖీలు




**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని హెచ్‌టి. షాపింగ్ కాంప్లెక్స్ వద్ద టీటీడీ అడిషనల్ ఈఓ సి. హెచ్. వెంకయ్య చౌదరి సోమవారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. దుకాణాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దుకాణాల ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. దుకాణ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని చెప్పారు. అనంతరం హెచ్. టి. షాపింగ్ కాంప్లెక్స్ వెనుకవైపు ఉన్న పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. రామ్ భగిచా బస్టాండ్ వద్ద ఉన్న అన్న ప్రసాద పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో ఆశాజ్యోతి, హెల్త్ ఆఫీసర్ మధుసూదనప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ జూలో అనారోగ్యంతో బెంగాల్ టైగర్ మృతి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** సోమవారం స్థానిక ఎస్వీ జూపార్క్ నందు 11 సంవత్సరాల వయసు గల మధు అనే మగ బెంగాల్ టైగర్ వృద్ధాప్యం, బహుళ అవయవ వైఫల్యంతో పాటు, షాక్ కారణంగా మరణించిందని జూ పార్కు క్యూరేటర్ సి. సెల్వం వెల్లడించారు. 2018లో బెంగుళూరు బన్నేరుఘట్ట బయోలాజికల్ పార్క్ నుంచి తిరుపతి ఎస్వీ జూపార్క్ కు మధు అనే బెంగాల్ టైగర్ ను తీసుకురావడం జరిగిందన్నారు. ఆ రోజు నుంచి సుమారు ఏడేళ్లుగా జూ పార్క్ నందు జూ సిబ్బంది సంరక్షణలో ఉందన్నారు. బెంగాల్ టైగర్ వయసు రీత్యా.. గత రెండు నెలలుగా తగిన ఆహారం, నీరు తీసుకోవడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎస్వీ వెటర్నరీ కళాశాల పాథాలజీ విభాగానికి తీసుకెళ్లగా.. విభాగాధిపతి నేతృత్వంలోని వైద్యులు శవపరీక్ష నిర్వహించారు. బెంగాల్ టైగర్ వయస్సు అలాగే శరీర స్థితి ఆధారంగా దాని మరణానికి కారణం.. వృద్ధాప్యం, బహుళ అవయవ వైఫల్యం, షాక్ అని నిర్ధారించడం జరిగిందని క్యూరేటర్ సెల్వం వివరించారు.

## రెవెన్యూ సమస్యలపై తహసిల్దార్‌లు ప్రత్యేక చొరవ చూపండి

**– తహసిల్దార్ లు, వీఆర్వోలతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయండి: కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో అందే సమస్యల పరిష్కారానికి తహసిల్దార్లు ప్రత్యేక చొరవ చూపి క్షేత్రస్థాయిలో వీఆర్వోలతో పరిశీలించి పరిష్కారమునకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తహసిల్దార్ లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరితో కలిసి చిత్తూరు కుప్పం నగరి పలమనేరు ఆర్డీవోలు మరియు అన్ని మండలాల తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందే సమస్యల్లో అందే రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తాసిల్దార్లు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి తహసిల్దార్లు విఆర్వోలతో కలసి క్షేత్రస్థాయి పర్యటన చేయాలని, ఫిర్యాదుదారునికి సమాచారం అందించి అందివ్వాలన్నారు. మండలాన్ని యూనిట్ గా తీసుకొని వీఆర్వోల వారీగా అందిన అర్జీలను విభజించి అర్జీల వారీగా సమీక్ష నిర్వహించాలని, ఆ సమస్య పరిష్కారంలో విఆర్వోల కు తగు సూచనలు ఇచ్చి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ విషయంలో ఆర్డీవోలు వారి పరిధిలో గల తాసిల్దార్లతో సమన్వయం చేసుకొని నిర్దేశిత గడువు లోపల అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎక్స్టెన్షన్ వేరియేషన్, బౌండరీ వేరియేషన్ జాయింట్ ఎల్పీఎం కరెక్షన్లకు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు అందడం జరుగుతుందని ఇందుకు సర్వే శాఖ తో సమన్వయం చేసుకొని పరిష్కరించాలని సూచించారు. జిల్లా స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందే రెవెన్యూ అర్జీలే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయము, ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి కార్యాలయము, చీఫ్ సెక్రటరీ సీసీఎల్ఏ వారి నుండి కూడా రెవిన్యూ అర్జీలు అందడం జరుగుతుందని వీటిని కూడా నిర్దేశిత గడువులోపు బియాండ్ ఎస్ఎల్ఏ కి వెళ్లలోపు నాణ్యతతో పరిష్కారం చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు సంబంధించి అపార్ కార్డు నిమిత్తం ఆధార్ సవరణలకు సంబంధించి వచ్చే అర్జీలను త్వరితగతిన డిస్పోస్ చేయాలని విద్యాశాఖ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మోహన్ కుమార్, ఏడి సర్వే జయరాజ్ డి ఎల్డిఓ రవికుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓ లు, తాసిల్దారులు పాల్గొన్నారు.

## చుడా చైర్మన్ కఠారి హేమలతను కలిసిన పూతలపట్టు ఎమ్మెల్యే

**ఐరాల, మేజర్ న్యూస్:** చుడా నూతన చైర్మన్ కఠారి హేమలత గారిని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ కలిశారు. సోమవారం చిత్తూరు బిఆర్ గార్డెన్స్‌లోని కఠారి హేమలత నివాసానికి చేరుకున్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, విజయం విద్యా సంస్థల అధినేత తేజామూర్తి , లుచుడా చైర్మన్ గా భాధ్యతలు చేపట్టిన కఠారి హేమలత ను మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే మురళీమోహన్ కఠారి హేమలత తో చర్చించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 74 ఫిర్యాదులు

**- జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా నలుమూలల నుండి సోమవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి లిజిల్లా ఎస్పీ 74 ఫిర్యాదులనులి స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించి సకాలంలో విచారించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని ఆ ఫిర్యాదులను కూడా ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణిస్తామని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బ రాయుడు జిల్లా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు రవిమనోహర ఆచారి శాంతిభద్రతలు, నాగభూషణ రావు క్రైమ్ వారు పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న గల్లా జయదేవ్, హీరో గల్లా అశోక్



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని గల్లా జయదేవ్ ,హీరో గల్లా అశోక్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో అర్చకులు శివాజీకి వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ గల్లా అశోక్ నటించిన దేవకి నందన వాసుదేవ సినిమా ఓ డివోషనల్ థ్రిల్లర్. ప్రేక్షక ఆదరణ పొందిన నేడు మంచి వసూళ్లను రాబడుతోంది. సినిమా చాలా అద్భుతంగా ఉంది అందరు సినిమాను వీక్షించి ఆదరించాలని కోరుకుంటున్న .గల్లా జయదేవ్ మీడియాతో మాట్లాడుతూ సితార ఎంటర్టైన్మెంట్స్‌లో ఓ ప్రాజెక్ట్ చేస్తున్న, ఇప్పటికే యూఎస్‌లో 20 రోజుల షెడ్యూల్ పూర్తి చేశాం. సినిమా విడుదలకు ముందే తిరుమలకు రావాలని అనుకున్న. రోజురోజుకు దేవకి నందన వాసుదేవ సినిమాకు మంచి ఆదరణ లభిస్తుంది కలెక్షన్స్ బాగా వస్తున్నాయి.



## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో భారతీయ క్రీడా షూటర్ గోల్డ్ మెడల్ లిస్ట్ ఎలవెనిల్ వలరివన్, సినీ నిర్మాత బన్నీ వాసు, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత నవీన్ ఏరినేని, సుప్రీంకోర్టు న్యాయమూర్తి సందీప్ మేత లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



## శాంతిభద్రతల విషయంలో రాజీ లేదు : ఎమ్మెల్యే పాశం

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో శాంతి భద్రతల విషయంలో రాజీ పడొద్దని పోలీసు అధికారులకు ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ సూచించారు. సోమవారం ఉదయం ఎంఎల్ఏ తన నివాసంలో పోలీసు అధికారులతో సమీక్షా సబమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందికరంగా వ్యవహరించే సంఘ వ్యతిరేక శక్తులను ఉపేక్షించరాదని పేర్కొన్నారు. ఇటీవలక కొన్ని సంఘటనలు బాధ కలిగించాయని తెలిపారు. ఇలాంటి వ్యక్తుల పట్ల పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించొద్దని సూచించారు. ఈ సమావేశంలో గూడూరు సిఐ శేఖర్‌బాబు, రూరల్ సిఐ కిషోర్‌బాబు, వాకాడు సిఐ హుస్సేన్‌బాష, ఎస్ఐలు పాల్గొన్నారు.



**సిఎంఆర్ఎఫ్ నగదు చెక్‌లు పంపిణీ:** నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయం మంజూరు చేయించి చెక్‌లు పంపిణీ చేశారు. సోమవారం ఉదయం గూడూరులోని పారట్ఈ కార్యాలయంలో 15 మంది బాధిత కుటుంబ సభ్యులకి 17 లక్షల 11 వేల రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ అందచేశారు. ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వన్ని తీసుకోవాలని అలాగే నాయకులు సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని కోరారు. పార్టీ సభ్యత్వం తీసుకోవడం వలన ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్, నెలబల్లి భాస్కర్ రెడ్డి, బిల్లు చెంచురామయ్య, రహీం, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు రాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామిని సోమవారం ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వాహులు భక్తులకు తీర్థప్రసాదాలు, మధ్యాహ్నం అన్నదానం చేశారు. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.



## పసల్ బీమా యోజన సద్వినియోగం చేసుకోండి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలో రబి సీజన్కు సంబందించిన పంటలకు పసల్ భీమా యోజన పథకం ద్వార ఇన్సూరెన్సును సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రఖీబా ఒక ప్రకటనలో తెలిపారు.పంట రుణాలు తీసుకొని రైతులు సాగు చేసే వరి పంటకు ఎకరా1కి 84రూపాయలు, వేరుశెనగ పంటకుఎకరా1కి 60రూపా యలు ప్రీమియంను చెల్లించి రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పంట ఇన్సూరెన్సు చేసుకున్న రైతులకు పంటనష్టం సంభవిస్తే ఎకరాకు వేరుశెనగ పంటకు 30వేలు,వరి పంటకు 42వేలు రూపాయలు భీమా మొత్తం వర్తిస్తుందన్నారు.వరి పంటకు డిసెంబర్ 31, వేరుశెనగకు డిసెంబర్ 15తేదీ గడువు నిర్ణయించారని పూర్తి వివరాలకు రైతు సేవా కేంద్రాల అధికారులను లేదా సిఎస్సి సర్వీస్ కేంద్రాలను సంప్రదించి ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## ఎమ్మెల్సీని సత్కరించిన టీడీపీ మున్సిపల్ కౌన్సిలర్లు

**కుప్పం, మేజర్‌న్యూస్:** టీడీపీ కుప్పం సమన్వయ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కు శాసనమండలి విప్ ప్రభుత్వం నియమించడం పట్ల కుప్పం టీడీపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుప్పం పట్టణంలో శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీడీపీ కుప్పం మున్సిపల్ కౌన్సిలర్లు జుమ్ దాము, జాకీర్, సోము శేఖర్, సురేష్, వేలు, ఎమ్మెల్సీ కంచర్ల ఘనంగా సత్కరించారు.



## మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన ర్యాలీ



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పురస్కరించుకుని స్థానిక మండల కేంద్రంలో ఎంపిడిఓ మనోహర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా మన మరుగుదొడ్లు మన పరిశుభ్రత అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు .ప్రజలందరూ వ్యక్తి గత మరుగుదొడ్లు నిర్మించుకొని పర్యావరణన్ని కాపాడలన్నారు. పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా భావించాలని ప్రజలకు సూచనలు చేశారు.నవంబర్ 19 నుండి డిసెంబర్ 10 వరకు చిట్టమూరు మండలంలో అవగాహన ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపిన మనోహర్ గౌడ్ మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని, ఆరు బయట మల విసర్జన చేయరాదని,పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మహేష్,స్వచ్ఛ భారత్ మిషన్ ఎంఆర్పి పూర్ణచంద్ర, బోర్ మెకానిక్ చెంగయ్య,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 1400 లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం .. నిందితుల అరెస్టు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ చిత్తూరు వారి ఆదేశాల మేరకు ఏ ఈ ఎస్, ఎస్టిఎఫ్ సిఐ ఎన్ఫోర్స్మెంట్ సిఐ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కార్వేటి నగరం, వారి వారి సిబ్బందితో కలిసి వెదురుకుప్పం మండలం నక్కలాం పాలెం గ్రామం, యనమల మంద గ్రామం నందు దాడులు చేసి 1400 లీటర్లు నాటు సారా ఊట ధ్వంసం చేశారు.కార్వేటి నగరం మండలం రాజుల కండ్రికకు చెందిన ఎన్ గంగాధర్ సన్నాఫ్ ఎల్లయ్య అను వ్యక్తి వద్ద మూడు లీటర్ల నాటు సారాయి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీన పరుచుకొని నిందితున్ని అరెస్ట్ చేసి కోర్టు పంపినట్లు ఆమె తెలిపారు. ఈ దాడుల్లో సిఐ శిరీష దేవి, సిబ్బంది పాల్గొన్నారు.



## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**కుప్పం, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలో దోమలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు.కుప్పం పురపాలక సంఘం పరిధిలో దోమల నివారణకు కమిషనర్ శ్రీనివాసరావు క్రిమిసంహారిణి మందుల పిచ్చికారి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి వార్డులోని సచివాలయాల పరిధిలో కాలువల్లో దోమల మందును పిచికారీ చేస్తామన్నారు.ఇందులో భాగంగా పట్టణంలోని 13వ వార్డు పరిధిలో పారిశుధ్య కార్మికులు దోమల నివారణకు చేస్తున్న పిచ్చికారీ పనుల పర్యవేక్షణలో కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్,స్థానిక టిడిపి నాయకులు మణి, లోకేష్, సుకుమార్, అనౌన్స్మెంట్ మురళి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఓబీసీలకు గొడ్డలి పెట్టు

## - బీసీ ఉద్యోగుల సమాఖ్య నేతలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అగ్రవర్ణాలలోని పేదల కోసం కేంద్ర ప్రభుత్వం 2019 ప్రవేశపెట్టిన ఈడబ్ల్యూఎస్ ద్వారా రిజర్వేషన్లను అమలు చేయాలని యోచించడం ఓబీసీ వర్గాలను గొడ్డలి పెట్టు లాంటిదని ఆంధ్రప్రదేశ్ బీసీ ఉద్యోగుల సమాఖ్య నేతలు మండిపడ్డారు. బీసీ ఉద్యోగుల సమాఖ్య కార్యాలయంలో బిసి ఈ ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం సోమవారం నిర్వహించారు. దేశ జనాభాలో 60 శాతం కు పైగా ఉన్న బీసీలు ఈ రిజర్వేషన్లు అమలుతో ఉద్యోగాల్లో, ఉపాధి అవకాశాలలో తీవ్రంగా నష్టపోతారని బీసీఈఎఫ్ నేత టి.గోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో అనేక పోటీ పరీక్షల్లో విద్యా ఉద్యోగ అవకాశాలలో విద్యకు దూరమై సామాజికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఓబీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఎన్నో పోరాటాలతో కృషితో పట్టుదలతో పోటీ పరీక్షలు రాస్తే, ఓబీసీ వర్గాల విద్యార్థుల కంటే అతి తక్కువ మార్కులు వచ్చిన ఉన్నత వర్గాల విద్యార్థులు ఉద్యోగాలు పొందుతున్నారని మండిపడ్డారు. శతాబ్దాలు తరబడి ఆర్థికంగా బలపడి అభివృద్ధి చెందిన వర్గాలకు జనాభా నిష్పత్తిలో 60 శాతం రిజర్వేషన్లతో ఓబీసీలు నష్టపోతున్నారని, ఓబీసీ విద్యార్థులు కంటే అతి తక్కువ ప్రమాణాలు కలిగిన ఉద్యోగాలు పొందడం వల్ల ఓబీసీ వర్గాలు కృష్ణ విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. దీనిపైన దేశవ్యాప్తంగా ఒక కార్యచరణ రూపొందించుకొని తిరుపతిని వేదికగా మార్చుకొని ఒక చర్చ వేదిక జరుపుకున్నట్టు టి.గోపాల్ తెలిపారు. జిల్లా పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో బీసీ ఈఎఫ్ ఉద్యోగుల కమిటీని త్వరలో ఎన్నుకోనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్ట భాస్కర్ యాదవ్ తెలిపారు. బీసీఈఎఫ్ ఉద్యోగుల కార్యవర్గం ఏర్పాటు చేస్తున్నట్లు దీనికి కన్వీనర్ గా గిరి శ్రీనివాస్ వ్యవహరిస్తారన్నారు. ఈ సమావేశంలో బీసీఈఎఫ్ గౌరవ సలహాదారుడు బాల గురప్ప, ఆంధ్రప్రదేశ్ గాండ్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ, బిసిఎఫ్ నాయకులు మధుసూదన్, విజయ్ కుమార్, హరికృష్ణ, సునీల్ దత్ పాల్గొన్నారు.



## పసల్ బీమా ను సద్వినియోగం చేసుకోవాలి -ఏఓ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులు రబీ సీజన్ కు సంబంధించి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని వనిత కోరారు. రైతులు సాగుచేసిన వరి, వేరుశనగ, దిగుబడి ఆధారిత పంటల బీమా సదుపాయం ప్రభుత్వం కల్పించిందని ఆమె అన్నారు. టమోటా, మామిడికి వాతావరణ ఆధారిత పంట బీమా సదుపాయాన్ని రైతులకు కల్పించిందన్నారు. పంట రుణాలు తీసుకునే రైతులు పంట ఎకరానికి పంట బీమా రూ.84లు చెల్లిస్తే ఇన్సూరెన్స్ రూ.42 వేలు చెల్లిస్తుందన్నారు. వేరుశనగ పంటకు బీమా ఎకరానికి రైతు 1160 రూపాయలు చెల్లిస్తే, నష్టపరిహారం కింద ఎకరాకు 30 వేలు రూపాయలు భీమా చెల్లిస్తుందన్నారు. పంటలపై బీమా చేసుకోవలసిన రైతులు వేరుశనగ పంటకు డిసెంబర్ 15, వరి పంటకు డిసెంబర్ 37 తేదీ లోపు నేషనల్ క్రాఫ్ ఇన్సూరెన్స్ పోర్టల్ పేరుతో రబీ 2024-25 నుండి నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు. బ్యాంకు పంట రుణాలు తీసుకున్న రైతులు బ్యాంకు సిబ్బంది పంటకు ఇచ్చిన రుణంలో ప్రీమియం నగదు బీమా కోసం జమ చేస్తారన్నారు.



## రైతులు రబి సీజన్ పంటల బీమా చేసుకోండి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులు రబి సీజన్‌కు సంబందించిన పంటలకు పసల్ బీమా యోజన పథకం /పంట ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హేమలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సాగు చేసే వరి, వేరుశెనగ పంటలకు దిగుబడి ఆధారిత పంటల బీమా, టమోట, మామిడి పంటలకి వాతావరణ ఆధారిత పంట బీమా ఉందన్నారు. రైతులు వరి పంటకు ఎకరాకు 630 రూపాయలు, వేరుశెనగకు ఎకరాకు 480 టమోటా పంటకు ఎకరాకు రూ.1600లు ప్రీమియాంను చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పంట ఇన్సూరెన్సు చేసుకున్న రైతులకు పంటనష్టం వాటిల్లినచో వేరుశెనగ పంటకు ఎకరాకు 30 వేల రూపాయలు, వరి పంటకు ఎకరాకు 42 వేల రూపాయలు బీమా వస్తుందన్నారు. రైతులు పూర్తి వివరాలకు రైతు సేవా కేంద్రాల అధికారులను లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చున్నారు.

## ఉడా చైర్మన్‌కు టిఎన్ఎస్ఎఫ్ శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్‌కు తిరుపతి టీఎన్ఎఫ్ పార్లమెంటు అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ శుభాకాంక్షలు తెలిపారు. ఉడా చైర్మన్‌గా ఎంవి ప్రణవ్ గోపాల్ విఎంఆర్డిఏ భవన్‌లో బాధితులు స్వీకరించారు. ఈ మేరకు సోమవారం ఆయనను కొట్టే హేమంత్ రాయల్ మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారి ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## గిరీష్‌కు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభినందనలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** క్రికెట్ రంగంలో ప్రతిష్టాత్మక ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వేలం పాటకు ఏపీ నుంచి ఎంపికైన 11 మందిలో చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం అనుప్పల్లి పంచాయతీకి చెందిన యెద్దల గిరీష్ కుమార్ రెడ్డి ఎంపిక కావడం పట్ల తుడా మాజీ చైర్మన్, వైసీపీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. గిరీష్ కుమార్ రెడ్డిని గ్రామీణ ప్రాంత యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గిరీష్ కుమార్ రెడ్డి మారు మూల గ్రామంలో పుట్టి ఉన్నత చదువులతో పాటు క్రికెట్ మీద ఆసక్తి పెంచుకుని ప్రతి ఒక అవకాశాన్ని అందిపుచ్చుకుని అంచెలంచెలుగా ఎదగడం సంతోషంగా ఉందన్నారు. క్రికెట్ పోటీలలో స్కూల్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో పాల్గొని ఫాస్ట్ బౌలర్‌గా గుర్తింపు తెచ్చుకోవడం, జూలై మాసంలో జరిగిన ఏపీపీఎల్ టోర్నీలో నాలుగు మ్యాచ్ లలో 9 వికెట్లు తీసి రాణించడం, తాజాగా ఐపీఎల్ వేలంకు ఎంపిక కావడం అతని ప్రతిభకు నిదర్శనమన్నారు.

## పూర్వ వలంటీర్ల మాటలు నమ్మి మోసపోకండి - మహబూబ్ బాషా

### -- పథకాలు ప్రభుత్వం ద్వారా నేరుగా అందుతాయి



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** కొందరు గ్రామ వలంటీర్లు గత ప్రభుత్వానికి విధేయులుగా నేటికీ వ్యవహరిస్తూ ప్రస్తుత కుటమి ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమ పథకాలు విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు వైకాపా నాయకులు చేతిలో కీలుబొమ్మలా వ్యవహరిస్తూ మహిళలను మోసాలు గురి చేస్తున్నారని రేణిగుంట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా పలువురు నాయకులు తీవ్ర స్థాయిలో ఖండిస్తున్నారు. కుటమి ప్రభుత్వం ఎన్నికల ముందు తెలిపిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా 19 సంవత్సరాలు వయసు నుండి 59 సంవత్సరాలు వయసు కలిగిన ప్రతి మహిళకు ప్రతి నెల 1500 రూపాయలు అందిస్తామని ఇచ్చిన పథకాన్ని ఆసరాగా చేసుకుని కొందరు గ్రామం వాలంటీర్లు తపాలా శాఖలో ఖాతా తెరుచుకున్న వాళ్లకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని నమ్మబలుకుతూ కొందరు మహిళల దగ్గర భారీ మొత్తంలో నగదు వసూలు చేస్తున్నారని పలువురు టిడిపి నాయకులు ఫిర్యాదులు అందడంతో స్పందించిన రేణిగుంట టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకం సంబంధించి ఎటువంటి అధికారిక ఆదేశాలు ఇవ్వలేదు కనుక మహిళలు అందరూ కొందరు పూర్వ వాలంటీర్లు అసత్య మాటలు నమ్మకండి అని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఏదేమైనాప్పటికీ ప్రభుత్వం మించి వచ్చే ప్రతి పథకానికి సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు మహిళలకు ముందస్తు సమాచారం అందిస్తారని తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** వైద్య సాయంలో భాగంగా ఇద్దరికీ ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. సోమవారం చిత్తూరు లోని శాసనసభ్యులు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిత్తూరు రూరల్ మండలం ముట్టుకూరుకు చెందిన ఆర్ మేషాక్ కిడ్నీ సంబంధిత చికిత్స కోసం రూ.52,995, గువ్వక ల్లుకు చెందిన పి. కందస్వామి కుమారుడు చికిత్స కోసం రూ.26,218 చెక్కులను వారికి అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అర్హులైన వారందరికీ తగిన సాయం చేసేం దుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో టిడిపి చిత్తూరు నియోజకవర్గ పరిశీలకులు పల్లెంటి సునీల్ కుమార్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాష్, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, రూరల్ మండలం అధ్యక్షులు శశికర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వర్షలింగేశ్వర స్వామి పూజ



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:**కార్తీక మాసం సోమవారం సందర్భంగా శ్రీ లలితా ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో వర్ష లింగేశ్వర స్వామి పూజ జరుపబడినది, ఈ పూజలో 365 లింగాలు పెట్టి పూజ చేయడం జరిగినది, వర్షా లింగేశ్వర స్వామి పూజ అనగా వర్షా అంటే సంవత్సరం ఈ పూజలో బంకమన్నుతో శివలింగం చేసి, తమలపాకులో బియ్యం పోసి బియ్యం పైన ఈ లింగం పెట్టి పూజ చేయడం అంటే శివునికి 365 రోజులు అన్నం పెట్టి పూజ చేసినంత ఫలం కావున ఈ పూజ బైసాని ఫంక్షన్ హాల్ నందు భక్తి పూర్వకంగా జరుపబడినది, భక్తులందరూ వచ్చి పూజ చేసుకొని, స్వామి వారి కృపకి పాత్రులై నారు, భక్తులందరికీ శ్రీ వాసవి వనభోజన కమిటీ వారు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగినది.

## వినూత్నంగా టిడిపి సభ్యత్వ నమోదు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వ్యవసాయ పొలానికి వెళ్లి వ్యవసాయ పనులు చేసు కుంటున్న వారిని పలకరించి వారి వద్ద నుండి తెలుగు తమ్ముళ్లు టిడిపి సభ్యత్వం చేపించి అబ్బురపరిచారు. వెదురుకుప్పం మండలం గంటావారిపల్లి గ్రామానికి చెందిన బండి రమణారెడ్డి వ్యవసాయపు పొలంలో చెరుకుగానుగా ఆడుతుండగా అక్కడికి వెళ్లి అతనిచే సభ్యత్వ నమోదును చేపించారు. సభ్యత నమోదు మండలంలో పలువురిని ఆకర్షించింది. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన మురళి, గంటవారిపల్లి సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, గంటవారిపల్లి తెలుగు యువత నాయకుడుబండి విష్ణువర్ధన్ రెడ్డి, టిడిపి నాయకులు రాజారెడ్డి, మేఘనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సారా పై సమరం-1400 లీటర్లు సారా ఊట ధ్వంసం





**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ చిత్తూరు వారి ఆదేశాల మేరకు కార్వేటినగరం సర్కిల్ పరిధిలోని వెదురు కుప్పం మండల పరిధిలో సోమవారం సారస్తావరాలపై విస్తృత దాడులు జరిపి 1400 లీటర్లు నాటు సారా ఊట ను ధ్వంసం చేశారు. దాడుల్లో ఏఎస, ఎస్టిఎఫ్ సిఐ, ఎన్ఫోర్స్మెంట్ సీఐ, ప్రొహబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కార్వేటినగరం వారు మూకుమ్మడిగా వెదురుకుప్పం మండలం నక్కలాంపల్లి, యనమల మంద గ్రామాల్లో దాడులు నిర్వహించారు. దాడుల్లో 1400 లీటర్లు సారా ఊట ను ధ్వంసం చేశారు. అదేవిధంగా కార్వేటినగరం మండలం రాజుల కండ్రిగ గ్రామానికి చెందిన ఎల్లయ్య వద్ద నుండి మూడు లీటర్లు నాటు సారా, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి డిమాండ్ కు పంపారు. దాడుల్లో ఈఎస్ టిఎఫ్ సిఐ మోహన్, ఎన్ఫోర్స్మెంట్ సీఐ పవన్ కుమార్, కార్వేటినగరం ఎక్సైజ్ శిరీష దేవి పాల్గొన్నారు.

## వరిలో మెరుగైన యాజమాన్య పద్ధతులపై అవగాహన

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో సోమవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వరి లో మేలైన వ్యవసాయ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విత్తన శుద్ధి పై మండల వ్యవసాయ అధికారిని దీప అవగాహన కల్పించారు. సాంకేతిక వ్యవసాయ పద్ధతులపై డిఆర్సి తిరుపతి ఏఓ కెవి శ్రీనివాసులు అవగాహన కల్పించారు. ఏపీ సిఎన్ఎఫ్ మండలించార్జి శిక్ష కుడు శ్రీనివాసులు బీజామృతం తయారు చేయు విధానాన్ని, విత్తన శుద్ధి తదితరంశాలపై రైతులకు శిక్షణ, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మహిళల హింసపై అవగాహన కల్పించండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహిళలపై జరుగుతున్న అఘా యిత్యాలు హింసాత్మక ఘటనలపై అవగాహన కల్పించే కార్యక్రమా లను నిర్వహించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి డాక్టర్ పి.సాయి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. లైంగిక వేధింపులకు గురవుతున్న నేపథ్యంలో సోమ వారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సాయి లక్ష్మి కలెక్టర్‌కు విన తి పత్రం ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో అనేక విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు హాస్పటల్లో నర్సింగ్ కళాశాలలు షాపింగ్ మాల్స్ ప్రభుత్వ కార్యాలయాలలో అనేకమంది మహిళలు పనిచేస్తున్నారు. వారు పనిచేసే చోట ప్రదేశాలలో అనేక సమస్యలను ఎదుర్కొంటు న్నారని, అందులో ప్రధానంగా లైంగిక వేధింపులు ఎక్కువగా ఉన్నాయని తెలియజేశారు. దీనిపై అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలని, హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అన్ని సంస్థల్లోనూ హింసపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఇందులో స్వచ్ఛంద సంస్థలు మహిళా సంఘాలు మేధావుల్ని కూడా ఆహ్వానించాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వచ్చే నెల వరకు సదస్సులు ఏర్పాటు చేశామని అందులో పాల్గొనమని తెలియజేశారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులుయం. జయంతి, సత్యశ్రి పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు వ్యాపార స్థలాలు పరిశీలించిన మున్సిపల్ అధికారులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** హైకోర్టు ఆదేశాల మేరకు మార్కెట్ వీధి సినిమా హాల్ పక్కన గత 30 సంవత్సరాలుగా బంకులు ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తున్న వ్యాపారులకు వేరే ప్రాంతం నందు ప్రత్యామ్నాయ వ్యాపార స్థలాలను శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం తొలగించిన చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఏఐటియుసి



నాయకులు గురవయ్య వీధి వ్యాపారులు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ మున్సిపల్ కమిషనర్ ని కోరడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు వ్యాపారులను తొలగించామని తెలియజేశారు. తొలగించిన వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరగా కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించి గత కమిషనర్ వారికి నోటీసు నందు పొందుపరిచిన స్థలాన్ని పరిశీలించి వారందరికీ కూడా వ్యాపార అనుమతులు ఇస్తామని కూడా హామీ ఇచ్చారు. అదేవిధంగా స్థలాన్ని కూడా కమిషనర్ వారి సిబ్బంది స్వయంగా వచ్చి చూసి వ్యాపారులందరూ అనుకూలంగా ఉంటుందని తెలియజేయడంతో రెండు మూడు రోజులలో వారికి కావలసిన సౌకర్యాలను కల్పిస్తానని కూడా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి గోపి, వీధి వ్యాపార సంఘం నాయకులు జనార్ధన్, అబ్దుల్ లతీఫ్, రజిని, మణి , కన్నయ్య, మోహన్, రమేష్, రాజేంద్ర, సుబ్రమణ్యం, పరమేశ్వరి, కస్తూరి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## నారా గిరీష్, నారా రోహిత్‌లను పరామర్శించిన తూపిలి



**కోట, మేజర్‌న్యూస్:** వారం రోజుల క్రితం స్వర్గస్తులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు కుమారులైన నారా గిరీష్, నారా రోహితులతో పాటు రామ్మూర్తి నాయుడు భార్యని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి నారావారి పల్లెలో కలిసి పరామర్శించారు. గత ఏడాది యువగళం పాదయాత్ర ప్రారంభం సందర్భంగా మరణించిన నందమూరి తారకరత్న భార్య అలేఖ్య రెడ్డికి బాబాయి అయిన తూపిలి రాధాక్రిష్ణారెడ్డి కి ఈ నెల 28 వ తేదీన నారా రామ్మూర్తి నాయుడు వైకుంఠ సమారాధనకు రమ్మని నారా రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులు తెలిపిన నేపథ్యంలో వైకుంఠ సమారాధన కంటే ముందుగా నారా రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించడానికి రాధాక్రిష్ణారెడ్డి నారావారి పల్లెకు వెళ్లి నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు సమర్పించారు.నారా రామ్మూర్తి నాయుడు కుమారులు నారా గిరీష్,నారా రోహిత్ లతో పాటుగా నారా రామ్మూర్తి నాయుడు శ్రీమతి తో కూడా మాట్లాడి నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల సంతాపం తెలియజేశారు.

## అమ్మణ్ణి ఆలయంలోపలి సెల్ ఫోన్లు నిషేధం



**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట పట్టణం లో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయం లోనికి సెల్ ఫోన్లు అనుమతించకుండా నిషేధిం చారు. భక్తులు ఎవ్వరు సెల్ ఫోన్లుతో ఆలయం లోపలకు వెళ్లకుండా నిబంధనలు అమలు చేస్తున్నారు ,దీని కోసం టికెట్ కౌంటర్ ప్రక్కనే క్యూ లైన్ కు అనుసంధానంగా సెల్ ఫోన్స్ భద్రపరిచే కౌంటర్ ను ఆలయం అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది,ప్రస్తుతానికి ఉచితంగా ఈ కౌంటర్లో భక్తుల సెల్ ఫోన్లు భద్రపరిచి టోకెన్లు అందిస్తున్నారు. ఈ నిబంధనలను భక్తులు గుర్తించి అమ్మణ్ణి దర్శనానికి వచ్చే సమయం లో వారి సెల్ ఫోన్లు ఆలయం బయటనే పెట్టాలి ,లేదంటే సెల్ ఫోన్ కౌంటర్లో పెట్టి దర్శనం అనంతరం తీసుకోవాలని ఆలయ సహాయక కమిషనర్ ప్రసన్న లక్ష్మి తెలియజేసారు.



## జనవరి 10 నుండి 19 వరకు తిరుమలలో వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు : అడిషనల్ ఈఓ

**తిరుమల మేజర్ న్యూస్:** తిరుమలలో వైకుంఠ ఏకాదశికి సంబంధించి టీటీడీ అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశం జరిగింది.వచ్చే జనవరి 10న వైకుంఠ ఏకాదశి ఉండటంతో జనవరి 10 నుంచి 19వ తేది వరకు 10 రోజుల పాటు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలను టీటీడీ కల్పించనుంది. ఇందుకు నలభై రోజులు మాత్రమే ఉండటంతో సన్నద్ధం కావాలని ఆయా శాఖల అధికారులందరినీ అడిషనల్ ఈఓ ఆదేశించారు.ఈ పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాల్లో సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. సాధారణ భక్తులకు ఎక్కువ దర్శన సమయం కల్పించేలా జారీ చేయాల్సిన టికెట్ల కోటా, ఇతర అంశాలపై మరో రెండు వారాల్లో మరో సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు.వైకుంఠ ఏకాదశికి సరిపోయే పూల అలంకరణలు, వసతి, శ్రీవారి సేవకులు, స్కౌట్‌లను నియమించడం, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుద్ధ్యం, ఇతర అంశాలపై కూడా ఆయన చర్చించారు. **సమావేశంలోని ముఖ్యాంశాలు:** ఈ పది రోజుల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలు (ప్రోటోకాల్ వీఐపీలు మినహా) రద్దు.జనవరి 10 నుండి 19వ తేది వరకు వరకు 10 రోజుల పాటు చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, ఆర్మీ, ఎన్ఆర్ఐ దర్శనాలు రద్దు. జనవరి 09 నుండి 19 వరకు ఆర్జిత సేవలు రద్దు.జనవరి 10న స్వర్ణ రథం ఊరేగింపు, 11న చక్ర స్నానం ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో 10 రోజుల పాటు ఉదయం 6 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు అన్న ప్రసాదం పంపిణీ చేయబడుతుంది. ఈ కార్యక్రమంలో సీవీఎస్‌వో శ్రీధర్, సీఈ సత్య నారాయణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో చుడాకు ప్రత్యేక గుర్తింపు తెస్తాం

**- చూడ చైర్మన్ కటారి హేమలత**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయిలో చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి ఓ ప్రత్యేక గుర్తింపు తీసుకురానున్నట్లు నూతనంగా చుడా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కటారి హేమలత తెలిపారు. స్థానిక పాత కలెక్టరేట్ ఆవరణంలోని చుడా కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ విద్యాధరి సోమవారం చుడా చైర్మన్ గా నియమితులైన కటారి హేమలతచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన కటారి హేమలత మాట్లాడుతూ. గత ఐదేళ్ల పాలనలో అభివృద్ధికి నోచుకోని చిత్తూర్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీని రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు వచ్చేలా అభివృద్ధి కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. కట్ట మచి చెరువు, కాణిపాకం మొదటి ప్రాధాన్యత క్రమంలో సుందరీకరణ పనులు 10 లక్షల రూపాయలతో చేయనున్నట్లు చెప్పారు. గంగాధర నెల్లూరులో 15 ఎకరాల భూమిని అభివృద్ధి చేయడంతో పాటు పూతలపట్టులో 20 ఎకరాల భూమిని అభివృద్ధి చేసి లేఅవుట్లు వేస్తున్నట్లు తెలిపారు తిరుపతి బెంగళూరు బైపాస్ రోడ్డు లోని కోడిగుట్ట వద్ద 25 ఎకరాల భూమిని లేఅవుట్ వేసి అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పార్లమెంటు సభ్యులు, జిల్లాలోని శాసనసభ్యుల సలహాలు, సూచనలతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి చుడా చైర్మన్ గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మేయర్ అమ్ముదా, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. దుశ్శాల్వ కప్పి ఘనంగా సన్మానించారు.

# సమష్టి కృషితో ముఖ్యమంత్రి ఆశయాలను నెరవేరుద్దాం

**- చూడ చైర్మన్ కటారి హేమలత....**

**-హేమలతను సన్మానించిన టీడీపీ నాయకురాలు**

**చిత్తూరుబ్యూరో మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరిని కలుపుకొని సమిష్టిగా కృషి చేయాల్సిందే అని చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ కటారి హేమలత పేర్కొన్నారు. సోమవారం స్థానిక చుడా కార్యాలయంలో కార్యాలయంలో అర్బన్ డెవలప్మెంట్ చైర్పర్సన్ గా నియమితులై, పదవి బాధ్యతలు స్వీకరించిన కటారి హేమలతను చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని 32 వ డివిజన్ టిడిపి నాయకురాలు హేమావతి కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చుడా అధ్యక్షురాలు కటారి హేమలత మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని పార్టీ కోసం పనిచేసిన ఏ ఒక్కరిని అధిష్టానం మరవదని క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీలో పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ న్యాయం కల్పిస్తారన్నారు. గత వైసిపి పాలనలో రాష్ట్రం అతలాకుతలంగా మారిందని ఎక్కడ చూసినా అభివృద్ధికి నోచుకోని జిల్లాలే కనిపించాయని అన్నారు. ఆ తరుణంలోని ఆ ప్రభుత్వాన్ని గద్దించి రాష్ట్ర ప్రజలు నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారని మంచి విజన్ ఉన్న చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నారని



అన్నారు. మంచి విజన్‌తో ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రజలు స్వచ్ఛందంగా సహాయ సహకారాలను అందిస్తున్నారన్నారు అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధి మరింత వేగంగా జరగాలంటే ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషిచేసి ముఖ్యమంత్రికి అండగా నిలవాలని ఈ సందర్భంగా కూడా చైర్పర్సన్ హేమలత పిలుపునిచ్చారు. చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ పరిధిలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి చంద్రబాబు చొరవతో పాటు పార్లమెంటు సభ్యులు, నియోజకవర్గ శాసనసభ్యుల సహకారంతో కృషి చేస్తానని అన్నారు . ఈ కార్యక్రమంలో 32 వ డివిజన్ టిడిపి నాయకులు నాగేంద్రబాబు, ఢిల్లీ ప్రసాద్, ఇర్ఫాన్, మంజుల, ప్రియా, సోనీ, ధనలక్ష్మి, నళిని ,హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌కు 175 అర్జీలు

**- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిద శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని నూతన గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ కె. మోహన్ కుమార్,చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు, ఎఓ కులశేఖరలతో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పనిచేయాలని, ప్రతీ అర్జీకి అర్ధవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్ధవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్ డి ఓ, ఎ ఓలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఓబీసీల కులగణ చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్‌కు బీసీ సంక్షేమ సంఘ నేతల వినతి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సమగ్ర కులగణన చేపట్టి బీసీ సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరి నాగరాజ గౌడ్ విజ్ఞప్తి చేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు పిలుపు మేరకు ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీబీఆర్ రోడ్డులోని బీపీ మండల్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి అక్కడ ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో అణగారిన వర్గాలకు, వెనుకబడిన తరగతులైన ఓబీసీల జనగణన కులాల వారీగా వివరాలను శాస్త్రీయంగా సేకరించకపోవడంతో తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. దేశ జనాభాలో 52 శాతానికిపైగా జనాభా ఓబీసీలు ఉన్నారన్నారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా ఓబీసీ కులాలు అభివృద్ధికి నోచుకోక అవస్థలు పడుతున్నారన్నారు. వీరు అనాదిగా ఆధిపత్య పెత్తందారీ వర్గాల దోపిడీతో అణచివేతకు గురువుతున్నారని వాపోయారు. అత్యధిక జనాభా ఉన్నప్పటికీ బీసీలకు మండల్ సిఫార్సుల మేరకు 1993 నుంచి ఈ 27 శాతం రిజర్వేషన్లు మాత్రమే విద్యా, ఉద్యోగ రంగాలలో అమలవుతోందన్నారు. అయితే కేంద్ర బీజేపీ ప్రభుత్వం జనగణనలో ఓబీసీల సమగ్ర కుల గణన చేసేందుకు అసంబద్ధ



ఆరోపణలతో వెనుకంజవేయడం బాధాకరమన్నారు. సమగ్ర జనగణన చేపట్టి వారి సంక్షేమానికి కృషి చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేసేందుకు వెనుకంజవేయడం విడ్డూరమన్నారు. చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్నా, మహిళలకు సంబ్ కోటా నిస్తూ మహిళా రిజర్వేషన్ చట్టాన్ని సవరించాలన్నా స్థాని సంస్థలలో రిజర్వేషన్లు పెంచడంతో పాటు సంక్షేమ పథకాలు సక్రమంగా అణగారిన కులాల జనాభా దామాషా మేరకు అమలు చేసేందుకు జనగణనతో పాటు కులగణన చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమగ్ర కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల్లో, చట్టసభల్లో అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి జగదీష్, మధు, సోమశేఖర్, నాగేంద్ర, యశోద, విజయ్, బీసీలు పాల్గొన్నారు.

# జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్యక్రమం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో దేశవ్యాప్తంగా జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కి హారతులు పట్టి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు మహిళలు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు జిల్లా కలెక్టర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తరువాత జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్య క్రమం పోస్టర్‌ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, డిఎస్పీ, పీడీ, జెండర్ ఆధారిత హింసకు వ్యతిరే కంగా జాతీయ ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ అధికారులను మహిళలకు పేరు పేరునా నమస్కారాలు తెలిపారు,స్త్రీ లేకపోతే మనిషి లేదు.హిందూ సంప్రదాయంలో స్త్రీ లడే ముఖ్య పాత్ర.హిందూ సంప్రదాయం స్త్రీలను ప్రతి ఒక్కరిని గౌరవిస్తారు. మహిళలకు కోసం మహిళా యూనివర్సిటీ, మహిళలకు ప్రత్యేక హాస్టల్, మహిళలకు ప్రత్యేక స్కూలు తెచ్చిన ఘనత నారా చంద్రబాబు నాయుడు దని అని చెప్పాలి, యర్రావారిపాళెం మండలం యలమందలో ఓక పాపపై జరగని ఘటన జరిగినట్టు చిత్రీకరించారు. పుత్తూరులో ఒక పాపపై జరిగిన ఘటన విషయంలో సీరియస్‌గా తీసుకున్న సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హెూంమంత్రి అనిత పుత్తూరు ఘటన విషయంలో కేసు సీరియస్‌గా తీసుకున్నరా... తుతూ మంత్రంగా తీసుకున్నారా మంత్రి అనిత ను అడిగి తెలుసుకున్న రాష్ట్రా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాప తల్లితండ్రులకు నేనున్నాను అని భరోసా కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు అని గుర్తు చేశారు. జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్యక్రమం ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.





జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116